## సృజనాత్మక విభాగపు సమాధానములు

### 1. మాతృ భావన

**PAPER - I : PART - A**

**1.** 'మాతృభావన' అనే పాఠ్యభాగంలో శివాజీ యొక్క సమున్నతమైన వ్యక్తిత్వం చక్కగా వివరింపబడింది. శివాజీ తన సర్దారులకు ఎక్కడికి వెళ్ళినా మహిళలను గౌరవించాలని, వారికి ఎలాంటి అవమానము, కీడు కల్గింపవద్దని హెచ్చరించేవాడు. అందుకే సోన్‌దేవుడు స్త్రీని బంధించి తెచ్చినాడనే విషయాన్ని తెలుసుకొని తీవ్రంగా మందలించాడు.

బంధించిన యవనకాంతను తన తల్లిగా భావించి గౌరవిస్తానన్నాడు. ఆమెను మన్నించమని వేడుకున్నాడు. శివాజీ ఆమెను గౌరవించి సగౌరవంగా వాళ్ళ ఇంటికి పంపించాడు. వారికి తోడుగా తన సైన్యాన్ని పంపించాడు. శివాజీ పతివ్రతలను భారతదేశ భాగ్య దేశంలోని కల్పవృక్షాలుగా భావించాడు.

**2.** శివాజీ గొప్ప చక్రవర్తి. ఆదర్శవంతంగా రాజ్యాన్ని పాలించాడు. స్త్రీలను మాతృమూర్తులుగా గౌరవించాడు. శివాజీ స్త్రీలపట్ల గౌరవభావం చూపినట్లే మా గ్రామాధ్యక్షుడు కూడా స్త్రీలను ఎంతగానో గౌరవించేవాడు.

స్త్రీలు ఎదురైతే వారికి నమస్కరించేవాడు. గ్రామంలోని స్త్రీలకు భద్రత కల్పించాడు. మహిళలపై ఎలాంటి దాడులు జరుగకుండా చూచేవాడు. వారికి ప్రత్యేక అవకాశాలను కల్పించాడు. స్త్రీలు స్వయం సమృద్ధి సాధించేందుకు తీవ్రంగా కృషి చేశాడు.

**3.** 'మాతృభావన' అనే పాఠ్యభాగంలో శివాజీ వ్యక్తిత్వాన్ని, మహిళలపట్ల చూపుతున్న ఆదరాన్ని గురించి చక్కగా వివరించబడింది. శివాజీ సేనాని సోన్‌దేవుడు అతడు దుర్గాలను జయించి, ఆ మార్గంలోని రాణివాస స్త్రీని కూడా ఆ సర్దారులతోపాటు బంధించి తెచ్చాడు. ఈ విషయం తెలుసుకుని శివాజీ కోపగించాడు. స్త్రీలను మాతృమూర్తులుగా గౌరవించాలని ప్రబోధించాడు.

స్త్రీలు భూమిపై తిరిగే పుణ్యదేవతలు. సీత, అనురాధ, సావిత్రి వంటి పుణ్యదేవతలు ఈ భరతమాత కన్న బిడ్డతో అగ్నిజ్వాలలవంటి స్త్రీలకు అపకారం చేసేవారు సర్వనాశనమై పోతారు. వంశం అంతరించిపోతుంది. వారికి ఎలాంటి అవమానాలు, వేధింపులు జరుగకూడదు అనేదే శివాజీ మాటల్లోని ఆంతర్యం.

**PAPER - II : PART - A**

**1.** 1. దీనియందు సత్యగుణము వర్ణించబడినది.
2. నడవడి సముద్రం వంటిది.
3. ఓడవలె తగినది సత్యము.
4. ఈ పద్యమునందు ఉపమాలంకారము ఉన్నది.

**2.** 1. మహిళా మేలుకో ! ముందడుగు వెయ్యి !
2. మహిళాభివృద్ధే దేశాభివృద్ధి.
3. మహిళల ఐక్యతే దేశపురోగతి.
4. స్త్రీలే ప్రగతికి రధచక్రాలు
5. స్త్రీ శక్తికి తిరుగులేదు.
6. మహిళలే మానవ మనుగడకు ఆధారం.
7. స్త్రీలు శక్తికి నిలువుటద్దం – వారిని ఎదిరించటం ఎవరి తరం.
8. మహిళా చైతన్యమే విశ్వ చైతన్యం.
9. మహిళా నువ్వు చదువు – ఇంటిల్లిపాదినీ చదివించు.
10. మహిళల్లో చైతన్యం నింపు – నవ కాంతులను నింపు.

**PAPER - I : PART - B**

1) A 2) C 3) A 4) B 5) C
6) D 7) A 8) C 9) A 10) C
11) D

**PAPER - II : PART - B**

1) B 2) B 3) A 4) B

**సొంతవాక్యాలు :**

1. పెద్దలతో అమర్యాదగా ప్రవర్తింపరాదు.
2. భారతదేశంలో గంగానది పావన చరిత్ర.

### 2. అమరావతి

**PAPER - I : PART - A**

**1.** 1. ఆంధ్రుల రాజధాని అమరావతి ఏవిధంగా ప్రసిద్ధి చెందింది ?
2. ప్రథమాంధ్రరాజులు ఎవరు ?
3. అమరావతి గురించి ఏ పురాణాలలో ప్రస్తావన ఉంది ?
4. ప్రపంచ బౌద్ధమత గురువు ఎవరు ?

**2.** అమరావతి చారిత్రాత్మకంగా ప్రసిద్ధి చెందింది. ఇక్ష్వాకులు కాలం నుండి ఈ నాటివరకు అమరావతి సర్వతో ముఖాభివృద్ధి చెందింది. పల్లవులు తమ శాయశక్తులా అభివృద్ధి చేశారు. చాళుక్యులు, విష్ణుకుండినులు కూడా అభివృద్ధి చేశారు. కోటబేత రాజు వంశీయులు కూడా అభివృద్ధి చేశారు.

**3.** అమరావతిని పాలించిన ఆయా రాజుల పరిపాలనా విధానాలు, మతాచారాలు, సంస్కృతీ సంప్రదాయాలు, అమరావతిపై మంచి ప్రభావం చూపాయి. అందువల్లనే అమరావతి, ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక రాజధాని అయ్యింది. ఇక్కడ జైన, బౌద్ధ, శైవ, వైష్ణవ, ఇస్లాం, క్రైస్తవ మత సంప్రదాయ సంస్కృతుల ప్రభావాలు కన్పిస్తాయి.

క్రీస్తు పూర్వం 5వ శతాబ్దిలో గౌతమ బుద్ధుడు అమరావతిని సందర్శించాడు. ఆయన పవిత్ర పాదస్పర్శతో అమరారామం పవిత్రం అయ్యిందని బౌద్ధులు నమ్ముతారు. 2006లో ప్రపంచ బౌద్ధమత గురువు దలైలామా, ఇక్కడ 'కాలచక్ర పరివర్తనం' నిర్వహించారు. అమరావతిలో బుద్ధుని ధాతువులను భద్రపరచిన భరిణపై మహా చైత్యం నిర్మించారు. అమరావతిలోనే నాగార్జునుడు అనే బౌద్ధ మతాచార్యుడు ఉండేవాడు. ఆ రోజుల్లో అక్కడ బౌద్ధ విశ్వ విద్యాలయం ఉండేది.

ఆ కాలంలో అమరావతి కేంద్రంగా జైనమతం విస్తరించింది. జైనమతాన్ని అనుసరించేవారు, అమరావతిలో జ్ఞానార్జన చేసేవారు. అమరావతిలో పార్శ్వనాథుని ఆలయం, అక్కడ జైనమతం వికసించిందనడానికి సాక్షి.

12,1 13 శతాబ్దాలలో శైవమతం బాగా వ్యాప్తి చెందింది. రాజులు కూడా శైవమతాన్ని చేపట్టారు. శివుడి ఆత్మలింగంలో ఒక భాగాన్ని ఇంద్రుడు అమరావతిలో ప్రతిష్ఠించాడని పురాణగాథ ప్రచారంలో ఉంది. ఇక్కడ ఉన్న అమరలింగేశ్వర స్వామి ఆలయం, పంచారామాలలో ఒకటి.

రాజా వాసిరెడ్డి వేంకటాద్రి నాయుడు అమరావతి దగ్గర వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించాడు. తరువాత అమరావతి, ఇస్లాం, క్రైస్తవ మతాలకు నిలయమయ్యింది. ఇలా, అన్ని మతాలవారి రాకతో, ఆధ్యాత్మిక కేంద్రంగా "అమరావతి" నేటికీ శోభిస్తోంది.

## PAPER - II : PART - A

**1.** 1. ఈ పేరాలో వారు అంటే డా॥ బూర్గుల రామకృష్ణారావు.
2. డా॥ రామకృష్ణారావుగారు నిర్వహించిన పదవి ముఖ్యమంత్రి పదవి.
3. ఆయన చదివే రచనలు సంస్కృత ప్రాచీన కావ్యాలు.
4. ఆయన ప్రయివేటుగా చదువుకొన్నవి చాలా భాషలు.

**2.**

నందిగామ,
10 – 10 – 2016.

ప్రియమైన మిత్రునకు,

ఇక్కడ నేను క్షేమం. అక్కడ నీవు కూడా క్షేమమని తలుస్తాను. రాష్ట్ర విభజన అనంతరం మనం నవ్యాంధ్ర నిర్మాణాన్ని ఏర్పరచుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. కేవలం ప్రభుత్వం మీదనే పూర్తి బాధ్యత ఉందని మనం భావించకూడదు. అందరం అన్ని విధాలుగా సహకరించినట్లైతే వీలైనంత త్వరలో అన్ని హంగులతో ఉన్న రాజధాని నిర్మాణం జరుగుతుంది. ఇది ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలి.

ఎందరో పారిశ్రామికవేత్తలు, ధనికులు, వదాన్యులు చేయూతనిచ్చి సహకరించాలి. సామాన్యులు సైతం తమ వంతు కృషిగా, ఉడతాభక్తిగా చేయగల్గిన సహాయం చేయాలి. ఈ విషయం మన మిత్రులందరికీ తెలియపరచి, అందరిని ఇందులో భాగస్వాములను చేయాలి. అప్పుడే మనం మన తెలుగుతల్లి ఋణం తీర్చుకున్న వాళ్ళమౌతాము.

ఇట్లు
నీ ప్రియ స్నేహితుడు,
× × × ×.

**చిరునామా :**
× × × ×,
10వ తరగతి,
ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల,
వినుకొండ, గుంటూరు జిల్లా,
ఆంధ్రప్రదేశ్.

**3.**

అన్నవరం,
×××××.

ప్రియమైన మిత్రునకు

నీ మిత్రుడు వ్రాయునది నేను బాగా చదువుతున్నాను. నీవు కూడా బాగా చదువుతున్నావని ఆశిస్తాను. ముఖ్యముగా వ్రాయునది మన రాష్ట్రానికి నూతన రాజధానిగా అమరావతిని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఇది ఎంతో సముచితమైన నిర్ణయంగా పేర్కొనవచ్చు. ఈ అమరావతి ప్రాంతాన్ని ఎందరో రాజులు పాలించారు. వివిధ రాజ వంశాలరాజులు ఈ ప్రాంతాన్ని పాలించారు. శిల్పకళను పోషించారు. అమరావతి విభిన్న మతాల, సంస్కృతులకు పుట్టినట్లుగా కీర్తి పొందింది. అలనాటి అమరావతి ఈనాడు మన రాష్ట్రానికి రాజధానిగా వెలుగొందబోతున్నది. పెద్దలందరికి నమస్కారాలు తెలుపగలవు.

ఇట్లు,
నీ ప్రియ మిత్రుడు,
××××.

**చిరునామా :**
××××,
10వ తరగతి,
శ్రీనివాసా విద్యానికేతన్,
సింగరాయకొండ,
ప్రకాశం జిల్లా.

## PAPER - I : PART - B

| | | | | |
|---|---|---|---|---|
| 1) D | 2) B | 3) A | 4) B | 5) C |
| 6) C | 7) B | 8) A | 9) C | 10) C |
| 11) C | 12) D | 13) B | 14) D | 15) B |
| 16) C | 17) A | 18) D | | |

## PAPER - II : PART - B

1) C  2) B  3) D

**జాతీయాలు :**

1. సాక్షివలె తాను కళ్ళతో చూచినట్లు చెప్పడానికి లేదా ఆధారభూతంగా ఉన్నదని తెలియజెప్పే సందర్భంలో ఈ జాతీయం వాడతారు.
2. సంస్కారము, ఆచారము అని అర్థం పూర్వీకుల నుంచి వచ్చే ఆచారవ్యవహారాలను పాటించే సందర్భంలో ఈ జాతీయం వాడతారు.

**సొంతవాక్యాలు :**

1. గత చారిత్రిక ప్రాభవం నేడు కన్పించడం లేదు.
2. రాష్ట్రం అన్ని రంగాల్లోను అభివృద్ధి సాధించాలి.
3. అమరావతి కళలకు కాణాచిగా నిలచింది.
4. బీద ప్రజల కోసం సంక్షేమ పథకాలను రూపొందిస్తున్నారు.
5. అమరావతి విశ్వనగరిగా వృద్ధి చెందాలని మనందరి ఆకాంక్ష.

### 3. జానపదుని జాబు

## PAPER - I : PART - A

**1.** 1. ఇ  2. ఈ  3. అ  4. ఇ

**2.** పల్లెటూరి జీవితం ఎంతో ప్రశాంతంగా ఉంటుంది. పల్లెల్లో పచ్చని పంటపొలాలు ఉంటాయి. మానవీయ సంబంధాలు మహోన్నతంగా ఉంటాయి. ప్రజల మధ్య ఆత్మీయానురాగాలు ఆదర్శంగా ఉంటాయి.

పల్లెల్లో పచ్చని చెట్లు, పచ్చని పంటపొలాలు వాతావరణ కాలుష్యాన్ని తొలగిస్తాయి. నీటి కాలుష్యం ఉండదు. ప్రజలందరు ఒకరికొకరు అన్యోన్యంగా ఉంటారు. కష్టసుఖాల్లో పాలుపంచుకుంటారు. అందువల్ల పల్లెలు దేశానికి పట్టుకొమ్మలుగా నిలుస్తాయి.

**3.** పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు. ఆధునిక కాలంలో పల్లెలు కన్నీళ్ళు పెడుతున్నాయి. ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. ఉపాధి లేక పట్టణాలకు వలస వెళ్తున్నారు. రైతులు తమకు గిట్టుబాటు ధరలు లభించక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. విద్యా సౌకర్యాలు లేక నిరక్షరాస్యులుగా మారుతున్నారు. ఈ కారణాలతో పల్లెలు నిరాదరణకు గురవుతున్నాయని చెప్పక తప్పదు.

పల్లె ప్రజలు కష్టపడి పనిచేస్తారు. కూలీలు దొరక్కపోతే పస్తులుంటారు. రాత్రింబగళ్ళు కష్టించి పంటలు పండిస్తారు. పచ్చని పంటపొలాలను కంటికి రెప్పలా కాపాడుతారు. అయినా ప్రభుత్వ అధికారులు రైతులను పట్టించుకోరు. ప్రకృతి వైపరీత్యాల్లో పంటలను కోల్పోతే పట్టించుకునే దిక్కులేదు.

బాలబాలికలు చదువులు మానేసి పరిశ్రమల్లో బాల కార్మికులుగా చేరుతున్నారు. అమూల్యమైన బాల్యాన్ని వ్యర్థం చేసుకుంటున్నారు. ఇది విచారింపదగిన విషయం. పల్లెల్లో అభివృద్ధి వెలుగులు వెలగాలి. దీనికి ప్రభుత్వం తీవ్రంగా కృషి చేయాలి రైతులకు గిట్టుబాటు ధరలను కల్పించాలి. పల్లె ప్రజలకు ఉపాధి అవకాశాలను కల్పించాలి. అప్పుడే పల్లెలు స్వయం సమృద్ధిని సాధిస్తాయి.

## PAPER - II : PART - A

**1.** 1. శ్రీకృష్ణదేవరాయలు ఏ కాలమువాడు ?

2. శ్రీకృష్ణదేవరాయల సభాభవనం పేరు ఏమి ?

3. 'అష్టదిగ్గజాలు' అంటే ఎవరు ? వారిలో అగ్రగణ్యుడు ఎవరు ?

4. తెలుగుభాషకు ఎవరి కాలం స్వర్ణయుగం ?

**2. మన పల్లె తల్లి పిలుస్తోంది రా !**

అన్నదాతాలారా ! భూమిపుత్రులారా ! రండి కదలిరండి.

పట్నాలపై మోజు వదులుకోండి. పై పై మెరుగులకు బలికావద్దు. అన్నంపెట్టే పంటభూములను అమ్ముకోకండి. బడానేతల మాయమాటల ప్రలోభాలకు గురికావద్దు. ప్రకృతి వైపరీత్యాలకు కలత చెందకండి. కష్టాలు కలకాలం ఉండవు. అప్పుల బాధలను చూచి ఆత్మహత్యలను చేసుకోవద్దు. నమ్ముకున్న కుటుంబాన్ని అనాథను చేయవద్దు.

రైతన్నలారా ! మీరే లేకపోతే దేశానికి అన్నంపెట్టేది ఎవరు ? కూలీలు కూడా వలసలు పోవద్దు. నమ్ముకున్న ఊరుకు తిరిగి రండి. తిరిగి పంటలు పండించండి. స్వయం ఉపాధిని పొందండి. నలుగురికి ఉపాధిని కల్పించండి. భూమిని దున్నే రైతులను చూచి పుడమితల్లి పులకరిస్తుంది.

ఆధునిక వ్యవసాయ విధానంపై అవగాహనను పెంపొందించుకోండి. భూసార పరీక్షలు చేయించండి. పంటల మార్పిడి, బిందుసేద్య విధానాన్ని అవలంబించండి. ప్రభుత్వాధికారుల సూచనలను పాటించండి. పట్టణాలకు వెళ్ళిన వారందరు తిరిగి పల్లెబాట పట్టండి. జన్మభూమి సేవలలో తరించండి.

జై జవాన్, జై కిసాన్

## PAPER - I : PART - B

1) C  2) D  3) A  4) C  5) A
6) D  7) D  8) B  9) C  10) D
11) B  12) D

## PAPER - II : PART - B

1) D  2) A  3) C  4) C  5) A
6) A

**సొంతవాక్యాలు :**

1. రైతులు పొలాల్లో విసుగూ విరామం లేకుండా పనిచేస్తుంటారు.
2. సంక్రాంతికి పల్లె, పట్టణాల్లో చలిమంటలు వేస్తుంటారు.
3. శివరాత్రికి భక్తులంతా జాగారం చేస్తారు.
4. ధనిక, పేద దేశాల మధ్య అంతరాలు ఉన్నాయి.

# 4. వెన్నెల

## PAPER - I : PART - A

**1.** ప్రాచీన తెలుగు సాహిత్యంలో ఎఱ్ఱన మహాకవికి సమున్నతమైన స్థానం ఉంది. మహాభారతాన్ని ఆంధ్రీకరించిన కవిత్రయంలో ఎఱ్ఱన చివరివాడు. ఇతని కవిత్వం వర్ణనాత్మకంగా ఉంటుంది. ఎఱ్ఱన రచించిన నృసింహపు రాణంలో అష్టాదశ వర్ణనలు అధికంగా కనిపిస్తాయి. అందువల్లనే ఎఱ్ఱనను ప్రబంధ పరమేశ్వరుడని కీర్తిస్తారు. ఎఱ్ఱనగారి వర్ణనాత్మక శైలి పోతన వంటి వారిపై తీవ్రంగా పడింది.

ఎఱ్ఱన వర్ణనల్లో సహజత్వం గోచరిస్తుంది. ఎఱ్ఱన కల్పనాత్మక శక్తి అమోఘమైంది. వీరి శైలి గంగానదీ ప్రవాహంలా ముందుకు సాగుతుంది.

**2.** ఆకాశమనే చెట్టు దిక్కులనే కొమ్మలతో, వెలుగులీనే నక్షత్రాలనే పూలతో ప్రకాశిస్తోందన్నాడు. అప్పుడే ఉదయిస్తున్న చంద్రుడు తన కిరణములనే చేతులతో ఆ ఆకాశపు చెట్టుకున్న నక్షత్రాలనే పూలను కోయడానికి ప్రయత్నిస్తున్నాడని పేర్కొన్నాడు. ఈ పద్యంలో వెన్నెలను వర్ణించడానికి చెట్టు, కొమ్మలు, పూలు, బాల్యచేష్టలు అనే అంశాలను కవి ఎన్నుకొన్నాడు.

'వెన్నెల వెల్లి .....' అనే పద్యంలో వెన్నెల ప్రవాహాన్ని పాలసముద్రంతో పోల్చాడు. చంద్రుడిని ఆదిశేషువుతో పోల్చాడు. చంద్రునిలోని మచ్చను శ్రీమహావిష్ణువుతో పోల్చాడు.

ఈ పద్యంలో తెల్లని వెన్నెలను తెల్లటి పాలసముద్రం ఎన్నుకొని పోల్చాడు. అలాగే తెల్లని చందమామను పోల్చడానికి నల్లటి మచ్చను పోల్చడానికి నల్లని విష్ణువును ఎన్నుకొన్నాడు.

## PAPER - II : PART - A

**1.** 1. అల్పుడు ఆడంబరముగా పల్కును.

2. చల్లగా పల్కునది సజ్జనుండు.

3. కంచువలె మ్రోగనిది కనకము.

4. ఈ పద్యమునందు అల్పుని, సజ్జనుని మాటతీరు చెప్పబడినది.

**2.**

అనకాపల్లి,
10-12-2017.

ప్రియమైన మిత్రునకు,

నీ మిత్రుడు రాయునది నేను బాగా చదువుతున్నాను. నీవు కూడా బాగా చదువుతున్నావని ఆశిస్తున్నాను, ముఖ్యముగా రాయునది. మా తెలుగు పాఠ్యభాగంలో వెన్నెల అనే పాఠం ఉంది.

ఇది వర్ణనాత్మక పాఠం. దీన్ని ఎఱ్ఱన రచించాడు. ఇందులో చంద్రోదయాన్ని, వెన్నెల విస్తరించిన విధానాన్ని చక్కగా వర్ణించాడు. ఎఱ్ఱన వర్ణనలు, కల్పనలు సుమనోహరంగా ఉన్నాయి. ప్రకృతిలోని అందాలను చక్కగా ఆవిష్కరించాడు. జగతిలోని పండు వెన్నెల అందాలను చక్కని పద్యాల్లో ఆవిష్కరించాడు. అందుకే నాకు ఎఱ్ఱనగారి వర్ణనాత్మక శైలి అంటే బాగా ఇష్టం. ప్రబంధయుగానికి బీజం వేశాడు.

పెద్దలందరికి నమస్కారాలు తెలుపగలవు.

ఇట్లు

నీ ప్రియ మిత్రుడు,

× × × ×.

**చిరునామా :**

× × × ×, 10వ తరగతి,

నెహ్రూ కెనడి ఉన్నత పాఠశాల,

మంగళగిరి, గుంటూరు జిల్లా,

ఆంధ్రప్రదేశ్.

**3.** మనరాష్ట్రంలో ఎన్నో జలపాతాలు ఉన్నాయి. అవి మన పర్యాటక రంగానికి తలమానికంగా నిలుస్తున్నాయి. ముఖ్యంగా తిరుపతిలోని కపిలతీర్థంలోని జలపాతం అందరిని ఆకట్టుకుంటుంది. పర్యాటకులను, భక్తులను మైమరపింపజేస్తుంది.

ఆ జలపాతం నడక వంపుసొంపులతో అలరారుతుంది. కొండచరియల్లో ప్రవహిస్తూ కిందకు జాలువారుతుంది. ఔషధపు మొక్కలను స్పృసిస్తూ జింకపిల్లలా ముందుకు గెంతులు వేస్తుంది. వాని ధ్వనిమృగ ధ్వనివలె ఉంటుంది. పచ్చని చెట్లమధ్య నుండి ఎత్తైన కొండచరియల నుండి అది క్రిందకు పడుతుంటే చూడటానికి రెండు కళ్ళు చాలవు. ప్రవాహ వేగానికి గడ్డ శిలలు కూడా నునుపుతేలుతాయి. నెమళ్ళు పురివిప్పి నాట్యమాడతాయి. ఏకధారగా ప్రవహిస్తూంటె భక్తులు, యాత్రికులు దానికింద స్నానాలు చేస్తారు. ఆ ప్రవాహ వేగాన్ని ఆపడం ఎవరితరము కాదు. ఎగుడు దిగుడు భూముల్లో అందంగా ప్రవహిస్తుంది. గగనం నుండి చూస్తే దానినడక పామునడక మాదిరిగా కనిపిస్తుంది. ఈ జలపాతాన్ని మనం ఒక్కసారైనా దర్శించి తీరాలి.

## PAPER - I : PART - B

**II.** 1) A  2) D  3) A  4) A  5) C
6) D  7) C  8) C  9) D  10) D
11) D  12) A

## PAPER - II : PART - B

1) D  2) C  3) D  4) B  5) B
6) A  7) C

**సొంతవాక్యాలు :**

1. పసిపిల్లల స్మితకాంతి అందరిని ఆకట్టుకుంటుంది.
2. విద్యార్థులు అనవరతము చదువుతున్నారు.
3. దేశానికి ఉత్తర దిక్కున హిమాలయములు <u>అలరె</u>.
4. ఇతరులకు ద్రోహం చేయాలనే <u>తలంపు</u> ఉండకూడదు.
5. రవి హిమాలయాన్ని చూచి <u>అవ్యక్త</u> ఆనందాన్ని పొందాడు.

## 5. ధన్యుడు

## PAPER - I : PART - A

**1.** 1. ధనాన్ని కోల్పోవడం, మనసులోని దుఃఖం, చెడునడతలు, మోసం, అవమానం బయటకు చెప్పకూడనివి.
2. అభిమానం కలవాడు అందరిచేత గౌరవాన్ని పొందాలి లేదా అడవికి వెళ్ళి ఎవరికీ కనబడకుండా అక్కడే చావాలి.
3. యాచనచే సమస్త గౌరవం పోతుంది.
4. అభిమానవంతుడికి పరువుపోయినప్పుడు అడవిలో బ్రతకటం మేలు.

**2.** 'ధన్యుడు' అనే పాఠ్యభాగంలో హిరణ్యకుని పాత్ర ప్రముఖమైనది. హిరణ్యకుడు ఒక ఎలుక. ఎల్లప్పుడు భిక్షాన్నం తిని బ్రతికే స్వభావం కలవాడు. చూడాకర్ణుని భిక్షాన్నం దొంగిలించి జీవించేవాడు. చూడాకర్ణునితో సంపదనంతా కొల్లగొట్టబడి తరమబడ్డారు. ఇకపై ఇంక ఉండకూడద నిర్ణయించుకున్నాడు. అడవికివెళ్ళిపోయాడు. అడవికి వెళ్ళిన తరువాత జ్ఞానోదయాన్ని పొందాడు. సంపద ఉన్నప్పుడు తనకు ఎవరూ సాటిలేరని, తనే గొప్పవాడినని విర్రవీగాడు. సంపద పోవడంతో హిరణ్యకునిలో పట్టుదల పెరిగింది. సన్యాసి దెబ్బనుండి తప్పించుకున్న తరువాత అతనిలో జ్ఞానోదయం కలిగింది. ఆ సమయంలో క్రోధం వల్ల కలిగే ప్రమాదాన్ని గుర్తించాడు. దాంతో లోభాన్ని విడిచిపెట్టాడు. అడవికి వెళ్ళి నిజమైన ధన్యుడయ్యాడు.

**3.** ఏ శుభకార్యం చేయాలన్నా ధనం కావాలి. ధనం లేకపోతే ఏ పనీ చేయలేము. అందుకే ప్రతి పుణ్యకార్యానికి అసలు కారణం ధనమే. అన్నదానం, భూదానం, గృహదానం మొదలైన ఏ దానం చేయాలన్నా ధనం కావాలి. చెరువు త్రవ్వించడం, దేవాలయాలు నిర్మించడం, పాఠశాల, ఆసుపత్రి మొదలైనవి నిర్మించడం ధర్మకార్యాలు. కాని ధనం లేకపోతే ఏ ధర్మకార్యాలు చేయలేము. అందుకే సర్వశ్రేయాలకు అసలు కారణం ధనం. మన ఉన్నతత్వానికి, గౌరవానికి, మర్యాదకు మన ధనమే అసలు కారణం.

**4.** 'ధన్యుడు' అనే పాఠ్యభాగాన్ని చిన్నయసూరి రచించాడు. ఇందులోని కథాకథనం ఉపదేశాత్మకంగా ఉంది. చూడాకర్ణుడు హిరణ్యకుని సంపదనంతా కొల్లగొట్టాడు. ధన ప్రాధాన్యతను వివరిస్తూ హిరణ్యకుని చాలా కించపరిచాడు. అప్పుడు హిరణ్యకుని మదిలో ఆలోచన మొదలైంది. ఇకపై అక్కడ నివసింపకూడదనుకున్నాడు. తనకు జరిగిన అవమానం ఇతరులకు చెప్పుకోకూడదనే నీతిని గ్రహించాడు. వనవాసం ఉత్తమమని భావించాడు.

ఇతరులను యాచించి బ్రతకడం కంటే వనవాసం అన్ని విధాలుగా ఉత్తమమని తలపోశాడు. యాచన అవమానకరంగా నిశ్చయించుకున్నాడు. ఎన్నో విధాలుగా ఆలోచించినా లోభాన్ని వదలలేదు. అక్కడే ఉండి మళ్ళీ ధనాన్ని సంపాదించుకోవాలి అనుకున్నాడు. కాని లోభం వల్ల మోహం పుడుతుంది. దానివల్ల దుఃఖం కలుగుతుంది. దుఃఖం వల్ల ఆశ్రయాన్ని కోల్పోతాడు. ఇవేమీ ఆలోచించ లేదు. చూడాకర్ణుడు హిరణ్యకునిపై కర్ర విసిరాడు. అదృష్టవశం వల్ల దెబ్బనుండి తప్పించుకున్నాడు.

అప్పుడు గాని హిరణ్యకుని ఆలోచనలో పరిణతి రాలేదు. ఆపదలన్నింటికి ధనమే మూలకారణమని గ్రహించాడు. లోభాన్ని విసర్జించినవాడే ఉత్తముడని గ్రహించాడు. అట్టివాడు మాత్రమే జీవితంలో సుఖపడతాడని నిర్ణయించు కున్నాడు. హిరణ్యకుని మదిలో ఆ పరిణతి చెందిన ఆలోచన మొదలైంది. అది తన తాతముత్తాతల స్థలం కాదనుకున్నాడు. చక్కగా అడవికి పోయి బ్రతకవచ్చని గ్రహించాడు. ఈ రకంగా హిరణ్యకుని మదిలో అనూహ్యమైన ఆలోచనా ధోరణి వచ్చింది. జీవితం ఉన్నతదిశ వైపు మళ్ళింది.

## PAPER - II : PART - A

**1.** 1. బొగ్గుపులుసు వాయువు
2. వాతావరణ కాలుష్యం వలన
3. సైకిలు
4. చెట్లను ఎక్కువగా పెంచాలి

**2.** నేను హిరణ్యకుడిని. ఈ చూడకర్ణుడి ఇంట్లో వంటకము బాగా దొరుకుతోంది. బాగా సంపాదించా. నేను ఈ చోటును విడిచి పెట్టను. హాయిగా ఉంటాను.

అరే ! ఈ సన్యాసి నా కన్నం తవ్వి నేను దాచినదంతా తీసుకున్నాడు. ఏమి చేయను ? నేను ఇంక ఇక్కడ ఉండడం మంచిది కాదు. అభిమానవంతుడు, ఉంటే ఉన్నతంగా బతకాలి లేదా అడవిలో నివాసం ఉండాలి. అడుక్కుతినడం కంటే చావడం మంచిది. అయినా మరికొంత కాలం ఇక్కడే ఉండి చూస్తా.

అబ్బా ! ఎంత దెబ్బ కొట్టాడు ఈ సన్యాసి నన్ను. నేను ధనలోభం వల్ల ఈ స్థితి తెచ్చుకున్నా. ధనలోభమే అన్ని ఆపదలనూ తెస్తుంది. ప్రాణికి దుఃఖాలులాగే, సుఖాలు కూడా కోరకుండానే వస్తాయి. ఈ స్థలము నా తాతముత్తాతల కాణాచి కాదు. ఈ సన్యాసి దెబ్బలు తినడం కన్న, హాయిగా అడవిలో ఉండడం మంచిది. రాతిలో కప్పను పోషించి దేవుడు, నన్ను రక్షించకుండా ఉండడు.

సరే ! నిర్జనారణ్యంలోకి పోతా ! వస్తా !

**3.** **కరపత్రం**

పాఠకులారా ! తెలుగు పాఠకులారా ! చదవండి.

ఈ రోజు టీ.వీ.లను చూడడానికి ఇచ్చిన ప్రాధాన్యం చదవడానికి ఇవ్వటంలేదు. క్రమంగా పుస్తకాలు చదివే అలవాటుకు దూరమవుతున్నాం. కొన్ని పాత పదాలు మనకు తెలియటం లేదు. చిలుకకొయ్య, నిదాఘ నదీపూరము, పరివ్రాజకుడు, ఝరీవేగ తుల్యము మొదలైన ఎన్నో పాత పదాలు తెలియాలంటే ప్రాచీన రచనలు చదవాలి. చిన్నయసూరి రచనలు చదివితే ఇలాంటి పదాలు తెలుస్తాయి. కథాకథన విధానం తెలుస్తుంది. పాండిత్యం పెరుగుతుంది. మన సంభాషణా చాతుర్యం పెరుగుతుంది.

అందుకే చిన్నయసూరి రచనలను చదవండి. చదివించండి.

ఇట్లు,
పాఠక సమాజం.

## PAPER - I : PART - B

| | | | | |
|---|---|---|---|---|
| 1) D | 2) B | 3) B | 4) A | 5) C |
| 6) B | 7) B | 8) A | 9) B | 10) D |

## PAPER - II : PART - B

| | | | | |
|---|---|---|---|---|
| 1) D | 2) C | 3) D | 4) A | 5) D |
| 6) D | 7) B | | | |

**జాతీయాలు :**

**1.** పకడ్బందీగా ఏదైనా ఒక వ్యవహారాన్ని చేస్తున్న సందర్భంలో ఈ జాతీయం వాడబడుతుంది. చేసే పని యొక్క గట్టిదనాన్ని ఈ జాతీయం తెలియజేస్తుంది.

**2.** వెల లేనిది, వెలకట్టలేనిది అనే అర్థంలో ఈ జాతీయం వాడబడుతుంది. మదర్ థెరిస్సా సేవలు అమూల్యం అన్నప్పుడు ఆ సేవలు విలువకట్టలేనివి అని అర్థం. ఇది విశేషార్థంలో వాడబడుతుంది.

**3.** ఏదైనా ఒక గొప్ప అవకాశాన్ని పొందకుండా, పోగొట్టుకున్న సందర్భంలో ఈ జాతీయం ప్రయోగింపబడుతుంది. అలాగే, తన చేతిలో నుండి ఏదైనా పరిస్థితి మించిపోయినప్పుడు కూడా ఈ జాతీయం వాడబడుతుంది.

**4.** పగలూ రేయి ఒళ్ళు గుల్ల చేసుకొని కష్టపడుతున్నా తమ కష్టాలు తీరే దారి కనబడటం లేదని చెప్పే సందర్భంలో ఈ జాతీయం వాడబడుతుంది.

**సొంతవాక్యాలు :**

**1.** ఆంధ్రరాష్ట్రం కళలకు కాణాచిగా నిలిచింది.

**2.** ధనాశ కోసం దిగజారి ప్రవర్తించకూడదు.

**3.** సమాజాన్ని వంచన చేయడం శ్రేయస్కరం గాదు.

# 6. శతక మధురిమ

## PAPER – I : PART – A

**1.** చతుర్విధ పురుషార్థాలలో ధనం ఒకటి. సంపద ప్రయత్నశీలుడి వద్దకు వచ్చి చేరుతుంది. ఫలాపేక్ష లేకుండా తనకున్న దానిలో కొంతభాగాన్ని పేదవారికి ఎవరైతే దానం చేస్తారో, పరోపకారం కోసం తన వద్ద సంపద లేకపోయినా ఇతరుల వద్దకు వెళ్ళి

యాచించి, ఆ ధనాన్ని దానం చేస్తాడో అట్టివాని వద్దకు సంపద స్వయంగా వచ్చి చేరుతుంది. అంతేకాదు బాగా కష్టపడి చదివి, తెలివితేటలు ప్రదర్శించగల మేధావి వద్దకు కూడా సంపద చేరుతుంది. ధర్మమార్గంలోను, న్యాయమార్గంలోను ధనాన్ని సంపాదించే వ్యక్తి వద్దకు కూడా సంపద చేరుతుంది.

**2.** తెలుగు సాహిత్యంలో శతక సాహిత్యానికి సమున్నతమైన స్థానం ఉంది. శతక కవులు వివిధ అంశాలపై పద్యాలను రాసి, ప్రజల్లో చైతన్యం కల్గించారు. శతకపద్యాలు జగతిని జాగృతం చేశాయి.

శతక పద్యాల్లో శతక కవుల అనుభవసారం ఉంటుంది. ఈ శతక పద్యాలు సమకాలీన సమాజాన్ని ప్రతిబింబిస్తాయి. సమకాలీన సాంస్కృతిక వైవిధ్యాన్ని తెలుపుతాయి. భక్తిలోని అంతరంగాన్ని ఆవిష్కరిస్తాయి.

వేమన పద్యాలు సమాజంలోని కుళ్ళును, అసమానతలను విమర్శిస్తాయి. కులమత పరమైన మూఢ విశ్వాసాలను తేటతెల్లం చేశాయి. భాస్కర శతక పద్యాలు దృష్టాంతాలంకారంతో చక్కని విషయాలు అందించాయి. అట్లే తేటతెలుగుతో కూడిన కరుణశ్రీ గారి తెలుగు బాల శతక పద్యాలు సమకాలీన అంశాల్ని స్పృశించాయి. శ్రీకాళహస్తీశ్వర శతక పద్యాలు అలనాటి రాజుల దురహంకారాన్ని కళ్లకు కట్టినట్లుగా తెలిపాయి. ఈ విధంగా శతక పద్యాలు సమకాలీన సమాజాన్ని ప్రతిబింబిస్తాయి. విమర్శిస్తాయి.

**3.** ఇతరుల ధనాన్ని ఎన్నడును ఆశింపకూడదు. స్వయంకృషితో సంపాదించుకున్న ధనం ఉత్తమం. తండ్రి ద్వారా సంక్రమించిన ధనం మాత్రం శాశ్వతం కాదు. అలాంటి శాశ్వతంకాని ధనం కోసం అక్రమ మార్గాలను అన్వేషించ కూడదు.

కొందరు పరధనాన్ని ఆశించి, జాతకములు చెపుతారు. మరికొందరు రాజులకు సేవలు చేస్తారు. కొందరు అన్యాయ ప్రవర్తన ద్వారా చెడ్డపేరు తెచ్చుకుంటారు. కొందరు చాడీలు చెపుతూ ఉంటారు. కొందరు ఇతరులను హింసిస్తూ ఉంటారు. కొందరు ఉన్నవీ లేనివీ మాట్లాడుతూ ఉంటారు. ఈ పైన చెప్పిన పనులన్నీ, వారు ఇతరుల నుండి ధనాన్ని ఆశించి చేస్తూ ఉంటారు.

కాని నిజానికి ఆ ద్రవ్యము వారి వద్ద ఎన్నాళ్ళో ఉండదు. అలా చెడుపనులు చేసేవారు కూడా, శాశ్వతంగా ఈ లోకంలో బ్రతికియుండరు. అందువల్ల పైన చెప్పినటువంటి చెడుపనులు చేసి డబ్బు సంపాదించటం వ్యర్థం అని గుర్తించాలి.

## PAPER – II : PART – A

**1.** 1. సి 2. ఎ 3. బి 4. బి

**2.** 1. కాలంగతి

2. మంచి మార్పు లోకానికి మంగళదాయకం.

3. ప్రతిదినం తూరుపు తెలవారుతుంది.

4. మంచి మార్పు జరగనప్పుడు అభ్యుదయానికి ఆటంకం ఏర్పడుతుంది.

## PAPER – I : PART – B

| | | | | |
|---|---|---|---|---|
| 1) B | 2) C | 3) C | 4) C | 5) B |
| 6) A | 7) C | 8) B | 9) C | 10) B |
| 11) C | | | | |

## PAPER – II : PART – B

| | | | | |
|---|---|---|---|---|
| 1) B | 2) A | 3) C | 4) D | 5) A |
| 6) B | 7) A | | | |

**జాతీయాలు :**

1. అగ్రతాంబూలం అంటే ముందుగా గౌరవించడం అని అర్థం పండిత సభలలో అక్కడ ఉన్న పండితులతో గొప్పవారికి ముందుగా తాంబూలము, సుభావన ఇచ్చి గౌరవించడం. ఈ అర్థంలో ఈ జాతీయం వాడతారు.
2. పెద్దలు, గురువులు, తల్లిదండ్రులు చెప్పిన మాటలను వినడం అనే సందర్భంలో ఈ జాతీయం వాడతారు.

**సొంతవాక్యాలు :**

1. మనసు విమలంగా ఉండాలి.
2. భగవద్దర్శనంతో జన్మ ధన్యమైంది.
3. మిత్రుల మర్మమును పరులకు చెప్పరాదు.
4. ఎప్పుడు నీచవాక్యములను పల్కి హింసింపరాదు.

❖❖❖❖❖